# ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ/ చిక్కడపల్లి, డిసెంబర్ 29: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్‌లోని బహదూర్ యార్‌జంగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్‌ను ఆయన సందర్శించి లబ్ధి దారులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ప్రతి కాలనీ, బస్తీలో ఇంటింటికీ తిరిగి లబ్ధిదారు లకు అందజేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు షాహిద్, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



బహదూర్‌యార్‌జంగ్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ప్రజలకు ఇబ్బందులు పడకుండా దరఖాస్తులు స్వీక రణ కార్యక్రమాన్ని కొనసాగించాలని బీఆర్‌ఎస్ యువ జన విభాగం నాయుడు ముఠా జయసింహ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని అన్నానగర్ బస్తీలో పర్యటించారు. అనంతరం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రజాపాలన సెంటర్‌ను సందర్శించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల ఫారాలులేక పోవడంతో కొంత మంది దళారులు రూ.40 చొప్పున అమ్ముతున్నారని, దరఖాస్తు .ఫారాలు అందుబాటులోకి తేవాలని అన్నారు. నాయకులు ఆనంద్, గడ్డమీది శ్రీని వాస్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, నర్సింగ్ రావు, రాజ్‌కుమార్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు అదేతీరు..

● ప్రజాపాలనలో దరఖాస్తులు కరువు

● దిద్దుబాటు చర్యల్లో అధికారులు

● రేషన్‌కార్డు లేకున్నా దరఖాస్తుల స్వీకరణ



బాగ్‌అంబర్‌పేటలో దరఖాస్తులను అందజేస్తున్న కార్పొరేటర్ బి.పద్మారెడ్డి

అంబర్‌పేట/ కాచిగూడ, డిసెంబర్ 29 : రెండవ రోజు శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు అందక ప్రజల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాచిగూడ డివిజన్‌లోని నాలుగు సెంటర్లో దరఖాస్తు ఫారాలులేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ప్రజాపాలనలో మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రజాపాలన సిబ్బంది ఉదయం 50 ఫారాలను ప్రజలకు అందజేసి చేతులు దులుపుకుంటున్నారు. 9 గంటల తరువాత వచ్చిన ప్రజలకు దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో అయోమయంలో పడుతున్నారు. పలు సెంటర్లలో దరఖాస్తులు అయిపోయిన విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు సొంత డబ్బులతో దరఖాస్తు ఫారాలను జిరాక్స్ చేయించి ప్రజలకు పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షుడు భీష్మాదేవ్, నాగేందర్‌బాబ్జి, బి. కృష్ణాగౌడ్, మహేశ్‌కుమార్, ఓం ప్రకాశ్‌యాదవ్, బబ్లూసింగ్, ఎల్.రమేశ్, అంటోని, పట్లూరి సతీశ్, శ్రీకాంత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

అంబర్‌పేట నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాల వద్ద మొదటి రోజులా కాకుండా ఒక క్రమపద్ధతిలో స్వీకరణ జరిగింది. ప్రజల సందేహాలను తీర్చేందుకు ప్రత్యేక సిబ్బందిని పెట్టారు. దరఖాస్తులు నింపడానికి కూడా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. అంబర్‌పేట, గోల్నాక డివిజన్ల పరిధిలో జనాలు కొద్దిగా ఎక్కువగా కనిపించారు. కానీ అధికారులు ఎవరికి కూడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. జిరాక్స్ దరఖాస్తులను కూడా తీసుకున్నారు. అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ నేతృత్వంలో అన్ని చర్యలు తీసుకున్నారు. దరఖాస్తు కేంద్రాలకు వచ్చే వారికోసం తాగునీటి సదుపాయం కల్పించారు. ఎలాంటి గొడవలు జరుగకుండా ఉండేందుకు ప్రతి కేంద్రం వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**రేషన్ కార్డు లేకున్నా..** రేషన్‌కార్డు లేకున్నా అభయహస్తంలోని ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోచ్చని డీసీ మారుతి దివాకర్ తెలిపారు. దరఖాస్తుల్లో అడిగిన వివరాలను పూర్తి చేసి స్వయంగా దరఖాస్తుదారు మాత్రమే కేంద్రానికి వెళ్లి సమర్పించాలని చెప్పారు. అలాగే ఎవరిని కూడా దరఖాస్తు తీసుకోకుండా వెనక్కు పంపించవద్దని సిబ్బందికి ఆదేశాలు ఉన్నాయన్నారు.

## బీసీల కులగణనను చేపట్టాలి

కాచిగూడ, డిసెంబర్ 29: కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన విధంగా బీసీల కులగణనను చేపట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. నింబోలి అడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామ పంచాయతి ఎన్నికలు సమీపిస్తున్నందున కులాల వారీగా జనాభా లెక్కలు తీసి బీసీ రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్యాయమే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌నిమ్‌కర్, భూషణ్‌భాస్కర్, ప్రదీప్‌గౌడ్, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.


**COLLEGE OF LAW FOR WOMEN, AMS, F2, 2-2-18/50, D.D.COLONY, HYD- 13.**
**LEFT OVER SEATS & SPOT ADMISSIONS -2023-2024**

Candidates who are qualified in TSLAWCET & TSPGLCET 2023, shall report to college on 8th January, 2024, before 2.00 pm for admission into left over seats. The candidates have to register online link https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=AMSH for spot counseling. Attend in person with spot paid challan to this institution on the scheduled date of 4th January, 2024. The candidates with the application, 3 sets of Xerox copies, 2 photos along with originals to be submitted at the time of admission.
The following seats are vacant for admission in spot - B.A. LL.B (5Ydc) (2); LL.B 3 YDC (12); LL.M Labour and Employment Laws (3); LL.M Constitutional Law (2); of total seats (19)
Contact Secretary: **040-27424958, Email ID: collegeoflaw.ams@gmail.com**
**Website: http://amswomenslawcollege.org/**

**B.A.LL.B (5YDC)**

| SNO. | HTNO | RANK | NAME | CATEGORY | Gender | Region | Alloted Category |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 22333001433 | 801 | MAMIDIPELLI AKHILA | SC | F | OU | REG_SC_UNR_FEMALE |
| 2 | 22332102462 | 2159 | PATHLAVATH PRIYANKABAI RATHOD | ST | F | OU | REG_ST_OU_FEMALE |

**LL.B (3 YDC)**

| SNO. | HTNO | RANK | NAME | CATEGORY | Gender | Region | Alloted Category |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 12312302417 | 1309 | KORRA VASANTHA | ST | F | OU | REG_OPEN_UNR_FEMALE |
| 2 | 12312201689 | 1570 | NAREDDI ALEKHYA PRERANA | BC-D | F | OU | REG_OPEN_OU_FEMALE |
| 3 | 12322101622 | 2617 | LINE SAI MADHURI | BC-D | F | OU | REG_OPEN_OU_FEMALE |
| 4 | 12323202050 | 3199 | KAVELLI PALLAVI | SC | F | OU | REG_OPEN_OU_FEMALE |
| 5 | 12322302565 | 4889 | GEETHA MAADHURI P | BC-B | F | OU | REG_BCB_OU_FEMALE |
| 6 | 12322102501 | 7018 | CH TRIVENI | SC | F | OU | REG_SC_OU_FEMALE |
| 7 | 12322302593 | 7805 | JULURI AKHILA | OC | F | OU | REG_EWS_OU_FEMALE |
| 8 | 12312102519 | 10763 | SUCHARITHA KALLEGI | BC-A | F | OU | REG_BCA_OU_FEMALE |
| 9 | 12322701108 | 10881 | ALOTHU HEMALATHA | ST | F | OU | REG_ST_OU_FEMALE |
| 10 | 12322102836 | 13339 | BHAVANI | ST | F | OU | REG_ST_OU_FEMALE |
| 11 | 12312102136 | 16149 | SHONHA V | ST | F | OU | REG_ST_OU_FEMALE |
| 12 | 12322901049 | 16899 | KAKA RAJANI | ST | F | OU | REG_ST_OU_FEMALE |

**LL.M CONSTITUTIONAL LAW**

| SNO. | HTNO | RANK | NAME | CATEGORY | Gender | Region | Alloted Category |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 32332201163 | 391 | GULLAPALLY SNEHA | BC-B | F | OU | REG_OPEN_OU_FEMALE |
| 2 | 32332301085 | 1436 | PULLURU SUPRIYA | SC | F | OU | REG_SC_OU_FEMALE |

**LL.M LABOUR & EMPLOYMENT LAWS**

| SNO. | HTNO | RANK | NAME | CATEGORY | Gender | Region | Alloted Category |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 32332102647 | 801 | K NIKITHA | BC-D | F | OU | REG_BCD_OU_FEMALE |
| 2 | 32332301089 | 1326 | VENI ANTHATI | SC | F | OU | REG_SC_OU_FEMALE |
| 3 | 32332303615 | 1436 | B RUKMAVATHI | BC-A | F | OU | REG_BCE_OU_FEMALE |


## దరఖాస్తులను ఇంటి వద్దనే అందజేయాలి

కవాడిగూడ, డిసెంబర్ 29 : అభయ హస్తం దరఖాస్తు ఫారాలు లబ్ధిదారులకు అందించడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు విఫలమయ్యారని మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూడలో గల జీహెచ్‌ఎంసీ వార్డు ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన అభయ హస్తం సెంటర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రారంభించిన అభయ హస్తం దరఖాస్తు ఫారాలను ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేసినట్లైతే లబ్ధిదారులు ఇబ్బందులు పడేవారు కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముందస్తుగా లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 29 : ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి వెంటనే కమిటీని ఏర్పాటుచేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ వారి ఆర్థిక పరిస్థితిని బట్టి 250 గజాల ఇంటి స్థలము ఇవ్వాలన్నారు. ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, జ్యోతిరెడ్డి, కృష్ణారావు, కొంతం యాదిరెడ్డి, ఆనంద్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, డిసెంబర్ 29: అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(40)కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుక భాగం రిజర్వేషన్ ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో ఉంటూ శుక్రవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660543లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

## కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన



నల్లకుంట డివిజన్ పరిధిలోని సత్యానగర్ కమ్యూనిటీహాల్ రెండో అంతస్తు నిర్మాణానికి శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. బస్తీవాసుల కోరిక మేరకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ. 25.50 లక్షలు మంజూరు చేయడంతో ఈ పనులను చేపడుతున్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు. **– అంబర్‌పేట, డిసెంబర్ 29**

## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల మేధాశక్తిని పెంచుతాయని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. చిక్కడపల్లి సెయింట్ ఆడమ్స్ హైస్కూల్లో శుక్రవారం క్రెస్ట్ పేరుతో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపాల్ సైన్స్ ఫెయిర్‌ను తిలకించి మాట్లాడారు. స్కూల్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్, విద్యాశాఖాధికారి చిరంజీవి పాల్గొన్నారు. **– చిక్కడపల్లి,డిసెంబర్ 29**

## జైస్వాల్ గార్డెన్‌కు అయోధ్య తలంబ్రాలు

అంబర్‌పేట, డిసెంబర్ 29: అయోధ్య శ్రీరాముడి తలంబ్రాలు గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌కు వచ్చాయి. 1990–92 సంవత్సరంలో కరసేవకునిగా పాల్గొన్న జైస్వాల్‌గార్డెన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు సి.శ్రీనివాస్‌ముదిరాజ్ తలపై ఈ తలంబ్రాలు పెట్టుకొని వెళ్లి హనుమాన్ దేవాలయంలో పూజలు చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన పూజిత తలంబ్రాలను జనవరి 1 నుంచి జైస్వాల్‌గార్డెన్‌లోని ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తామని అన్నారు. పూజారి నారాయణ పాఠక్, గోల్నాక డివిజన్ బీజేపీ కన్వీనర్ ఎం .రవీందర్‌గౌడ్, ఎస్. శ్రీధర్‌గౌడ్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘ఉద్యమకారులను మరవటం బాధాకరం’



శ్రీ త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో గానసభలో దళితల్లి పూర్వ మహనీయుల యాదిలో భాగంగా షబ్నవిస్ వెంకటరామనరసింహ సంస్మరణ సభను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బేవరేజస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ దేవీప్రసాద్ హాజరై మాట్లాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారభాష సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి, సాహితీవేత్త డాక్టర్ బి.జయరాములు పాల్గొన్నారు. **– చిక్కడపల్లి, డిసెంబర్ 29**

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. డీడీ కాలనీ వాటవర్ వర్క్స్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడుడా ఎన్. గౌతంరావు, పి. గోవర్ధన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరి పి.ఇంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, జాయింట్ సెక్రటరీ డా.పుట్ట పాండురంగయ్య, డా.జి.హరిచరణ్, సభ్యులు సుబ్బారెడ్డి, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **– అంబర్‌పేట, డిసెంబర్ 29**